ప్రజాశక్తి
శనివారం 1 జులై 2023
5
పార్వతీపురం మన్యం

నేటి నుంచి మున్సిపాలిటీల్లో గోధుమ పిండి పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్

జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన పార్వతీపురం, పాలకొండ, సాలూరులో జులై 1 నుంచి ఫోర్టిఫైడ్ గోధుమ పిండి పంపిణీ చేయనున్నట్టు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని దశలవారీగా అన్ని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గోధుమ పిండి కిలో ధరను రూ.16గా నిర్ణయించిందని, చౌకధరల దుకాణాల వద్ద ఎండియు ఆపరేటరు ద్వారా పంపిణీ చేస్తారని చెప్పారు. రేషన్ కార్డుదారులంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఒక్కో రేషన్ కార్డుపై ఒక కిలో చొప్పున కిలో ప్యాకెట్ ను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో 33,541 రేషన్ కార్డు దారులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఫోర్టిఫైడ్ గోధుమ పిండిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్ ధాతువులు ఆరోగ్యానికి మంచిదని దీనిని సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్ భారాలపై వెల్లువెత్తిన నిరసన

సిపిఎం ఆధ్వర్యాన సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి -కలెక్టరేట్

జగన్, మోడీ ప్రభుత్వాలు ఉమ్మడిగా పెంచిన విద్యుత్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, అన్ని మండలాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు వద్ద ధర్నాలు జరిగాయి. విద్యుత్ ఛార్జీలు తగ్గించేంత వరకూ మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని వామ పక్షాలు పిలుపు ఇచ్చారు. విద్యుత్ఛార్జీల తగ్గించాలని కోరుతూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణ బిల్లులు అమలు చేయడంతో ఈ నెల నుండి విద్యుత్ బిల్లులు చూడగానే వినియోగదారులకు షాక్ కొడుతుందన్నారు. బిల్లు అమలులో భాగంగా ప్రజల కళ్లుగప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు భారం, స్మార్ట్ మీటర్ల పెట్టి సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారని విమర్శించారు దొడ్డి దారిన పెంచే విద్యుత్ చార్జీలు పెంపును, విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపును ప్రజలంతా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అలాగే సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేయాలని, ట్రూ అప్ చార్జీల వసూళ్లు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు వేయరాదని, ఛార్జీలు పెంచే విద్యుత్ సంస్కరణ బిల్లులు రద్దు చేయాలని, విద్యుత్ కోతలు నిలిపివేయాలని, దళిత, గిరిజనులకు ఇచ్చిన సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ప్రభుత్వం గిరిజనులకు సబ్సిడీ బిల్లులు ఇవ్వనందన 2019 నుండి 2023 వరకు బకాయి బిల్లులు చెల్లించాలని వేల రూపాయలు బిల్లుల్లో వస్తున్నాయని, వీటిని సరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ప్రకారం గిరిజనులు, దళితులకు సబ్సిడీ బకాయి బిల్లుల డబ్బు ప్రభుత్వమే భరించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, నాయకులు బంటు దాసు, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు, నాయకులు ఎవిఎన్ నాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్ల వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ నాయకులు భాస్కరరావు, గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.సంగాం, సిఐటియు నాయకులు గౌరి, బి.సూరిబాబు, వి.జనార్ధనరావు, ప్రజాసంఘాల నాయకులు మరిచర్ల సింహాచలం, వైకుంఠం శంకర్రావు, యర్రాపోతుల విశ్వేశ్వరరావు,

పార్వతీపురం :సబ్‌స్టేషన్ వద్దన ఇరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

కళాశీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: స్థానిక విద్యుత్తు డివిజనల్ కార్యాలయం వద్ద సిపిఎం పాలకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కార్యదర్శి డిరమణారావు ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులు కె. రాము, డి. దుర్గారావు ఎం. వీర నాయుడు, వివిధ సంఘాల కార్యకర్తలు కూర్మారావు, వి. చిన్న, నారాయణరావు, కె. శ్రీను, కె. రామకష్ణ, కె. దుర్గాప్రసాద్, జె. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం నాయకులు రెడ్డి లక్ష్మనాయుడు ఆధ్వర్యాన నిర్వహించిన ధర్నాలో నాయకులు రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ, బి.అప్పారావు, ఆర్.రమణమూర్తి ఆర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

గుమ్మలక్ష్మీపురం : పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కోలక అవినాష్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నాయకులు మండంగి రమణ, కె గౌరీశ్వరరావు, బిడ్డిక శంకర్ రావు, ఎం సన్యాసిరావు, పి మోహన్ రావు, పాండురంగారావు తదితరులు ఉన్నారు. అనంతరం లైన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు.

బలిజిపేట : మండలంలోని చిలకలపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి.ఇందిర ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బోద్దాన భానుమూర్తి, పిసా వెంకటస్వామి, జగన్నాథం, ప్రసాదు, అప్పలనాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరు: సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ని నాయుడు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఎఇ సింహాచలంకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు టి.శంకరరావు, వెంకన్న, కేశవ పాల్గొన్నారు.,

సీతంపేట :పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం మండల కార్యదర్శి ఆరిక భాస్కరరావు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పాలకు సాంబయ్య అప్పారావు శ్రీరాములు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ట్రాన్స్కో కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పి.భాస్కరరావు, జిల్లా కమిటీ నాయకులు బి ఆదినారాయణ, నిమ్మ కడ్డయ్య , విఠలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని మామిడిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వంతల సుందర రావు, గెమ్మెల గాసి, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

బలిజిపేటలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

సాలూరులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పాలకొండలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో నిర్మిస్తున్న టవర్లకు ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయడం ఒక నెట్ వర్క్ కు సంబంధించిన సిమ్, నెట్ వర్క్ కలిగి ఉంటే ఇతర నెట్ వర్క్‌లను ఉపయోగించి మొబైల్ వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనివల్ల నెట్ వర్క్ బాగుండడమే కాకుండా ప్రజలపై ఆర్థిక భారం పడదని చెప్పారు. జియో, ట్రైకార్ సమన్వయంతో ఆరు ప్రదేశాల్లో మొబైల్ నిర్మాణం జరపాల్సి ఉందని, స్థలం అప్పగింతకు ట్రైకార్ త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. బిఎస్ఎన్ఎల్ పనులు ప్రారంభించాల్సి ఉందని ఆయన వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ పిఒ సి.విష్ణుచరణ్, డిఆర్ఒ జె.వెంటరావు, డిఎంహెచ్ఒ బి.జగన్నాథ రావు, ఐసిడిఎస్ పిడి కె.విజయగౌరి, డిఇఒ ఎన్.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దూరులో మేడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రోగ్రాం అధికారి దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్, ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తగినంత శాతం తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. చిన్నప్పటి నుంచే చిన్నారుల పెరుగుదల, ఎదుగుదల ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నెల్లి సత్యంనాయుడు, హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి విద్యాసంస్థను సీజ్ చేయాలి

- ఎల్‌కెజి, యుకెజిలకు అనుమతులు లేవు
- విద్యాసంవత్సం పాఠశాలకు రెన్యువల్ కూడా కాలేదు
- ఎస్ఎఫ్ఐ పరిశీలనలో బయట పడ్డ వైనం

ప్రజాశక్తి - కలెక్టరేట్

ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి యథేచ్ఛగా, విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అక్రమంగా అందిస్తూ, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలను నడిపిస్తున్న రవీంద్రభారతి విద్యాసంస్థను సీజ్ చేయాలని, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానికరవీంద్ర భారతి పాఠశాలను ఎస్ఎఫ్ఐ కమిటీ సందర్శించి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఫీజుల వివరాలపై సర్వే చేపట్టారు. ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు లేకపోవడంతో పాఠశాలలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.పండు, జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజు, సిహెచ్ సింహాచలం మాట్లాడుతూ రవీంద్ర భారతి పాఠశాలలో ఫీజుల దోపిడీ చాలా అధికంగా ఉందని, అంతేకాక ప్రత్యేక పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అదనంగా మరికొంత వరకు ఫీజులు వసూలు చేపడుతున్నారని అన్నారు. పుస్తకాలు, యూనిఫాం, బూట్లు కూడా పాఠశాలలోనే కొనాలనే నిబంధనతో వేలకువేలు దోచుకుంటున్నారని, ఇది దుర్మార్గమని అన్నారు. విద్యాహక్కు చట్టప్రకారం ప్రతి విద్యా సంత్సరం విద్యా సంస్థ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉందని, కానీ రవీంద్రభారతి స్కూల్ మాత్రం ఎటువంటి రెన్యూవల్స్ అనుమతులు పొందలేదని ఇది విద్యార్థులకు, విద్యాశాఖ అధికారులకు మోసం చేయడమేనని వాపోయారు. స్కూల్ స్థాపితం ప్రారంభం నుండి ప్రైమరీ తరగతులకు (ఎల్‌కెజి, యుకెజి) అసలు అనుమతులు మంజూరు లేవని కాని, ఇక్కడ తరగతులు నిర్వహించి వేలల్లో ఫీజులు వసూలు చేపడుతున్నారని తెలిపారు. 20 శాతం పేద విద్యార్థులకు ఎటువంటి ఫీజులు కట్టించుకోకుండా ఉచిత విద్యను అందించాలనే నిబంధనలున్నపటికీ రవీంద్ర భారతి పాఠశాలలో ఏవీ అమలులో లేవని మండిపడ్డారు. ఈ సమస్యలపై ఎంఇఒ ప్రసాద్‌కు

అమ్మకానికి ఉంచిన పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఇఒ, ఎస్ఎఫ్ఐ నాయకులు

సమాచారం ఇవ్వగా, పాఠశాలకు వచ్చి సమస్యలపై ఆరా తీశారు. వారం లోపు పాఠశాలను మూసివేయాలని అధికారికంగా ఉత్తర్వులను యాజమాన్యానికి అందించారు. అనంతరం పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రేవేట్ విద్యాసంస్థలను సందర్శించి తగిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్, బి.గంగారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకు?

- సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు వాకౌట్
- ఎమ్మెల్యే బుజ్జగింపుతో హాజరైన ప్రజాప్రతినిధులు
- రహదారుల పనులపై సభ్యులు ఆగ్రహం

ప్రజాశక్తి - సీతంపేట

గ్రామాల్లో వీధిలైట్లు, కాలువలు, తాగునీరు, రహదారులు వంటి సమస్యలు పేరుకుపోయాయని, పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో రెండున్నర ఏళ్లుగా సమస్యలు పరిష్కారం జరగడం లేదని, సచివాలయం వ్యవస్థ వచ్చినప్పటి నుంచి సర్పంచులుగా తాము ఉత్సవల విగ్రహాలుగా మారామని, అటువంటిప్పుడు మండల సమావేశానికి వచ్చిన ప్రయోజనమేమిటని దారపాడు సర్పంచ్ జీలకర్ర సుందరమ్మతో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిసభ్యులు సమావేశ మందిరంలోకి రాకుండా బహిష్కరించారు. దీంతో ఎమ్మెల్యే కళావతి, అధికారులు 30 నిమిషాలు పాటు వేచి చూశారు. ఎప్పటికీ సమావేశం మందిరంలోకి ప్రజాప్రతినిధులు రాకపోవడంతో ఎమ్మెల్యే కళావతే సర్పంచులు, ఎంపిటిసి సభ్యుల వద్దకు వెళ్లి మీ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించేలా కృషి చేస్తానని సద్ది చెప్పి సభ్యులను సమావేశ మందిరానికి తీసుకొచ్చారు. అనంతరం ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ ద్వారా నిర్వహిస్తున్న రహదారి పనులు అర్ధాంతంగా నిలిచిపోయాయని సభ్యులు ధ్వజమెత్తారు. ధారపాడు పంచాయతీలో కోసంగి నుండి లాడ రహదారి ఎప్పుడు పూర్తి చేస్తారని సర్పంచ్ జీలకర్ర సుందరమ్మ అధికారులను నిలదీశారు. ఎగువ ద్వారబంధం రహదారి పనుల్లో నాణ్యత లేదని ఎఎంసి చైర్మన్ మోహన్‌రావు తెలిపారు. ఎగువ బుడగరాయి రహదారి పనులు పూర్తికాలేదని సభ్యులు తెలిపారు. బుడగరాయి నుంచి చినకంబ రహదారి పనులు బాగోలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. సంకిలి, పులుగుమ్మి, లాడా, కుమ్మరకండి రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఎంపిపి ఆదినారాయణ ఇంజనీరింగ్ అధికారులపై మండిపడ్డారు. ఎమ్మెల్యే వి.కళావతి మాట్లాడుతూ రహదారులు పనుల్లో నాణ్యత లోపిస్తే విజిలెన్స్ విచారణ చేయిస్తామని హెచ్చరించారు. పూర్తయిన రహదారి పనులు ప్రారంభానికి సిద్ధం చేయాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనికి

సమావేశాన్ని బహిష్కరించిన ఎంపిటిసిసభ్యులు, సర్పంచులు

డిఇ కృష్ణకుమార్ మాట్లాడుతూ 29 రహదారులకు రూ.6 కోట్లు బిల్లులు మార్చిలో చెల్లించామని సమాధానమిచ్చారు. నాడు-నేడు పనులు ఎక్కడా పూర్తికాలేదని ఎంపిపి మండిపడ్డారు. వైకెపి ద్వారా ఆసరా పథకం రెండు నెలలు గడుస్తున్నా డబ్బులు జమ కాలేదని సర్పంచ్ కుర్మారావు, వైస్ ఎంపిపి కె.సరస్వతి వెలుగు సిబ్బందిని నిలదీశారు. ఆర్‌బికెల వద్ద విత్తనాలు దొరకడం లేదని సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11 సేవలు అందిస్తారన్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ నరసింహమూర్తి, ఎంపిడిఒ కొండపల్లి సత్యం, పిఆర్ డిఇ లోకనాథం, ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఢిల్లేశ్వరరావు, సిడిపిఒ రంగలక్ష్మి, ఎడి శ్రీనివాస్, వైస్ ఎంపిపి విజయలక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ రోహిణీరావు

సత్ప్రవర్తనతోనే లక్ష్య ఛేదన

ప్రజాశక్తి - కురుపాం

విద్యార్థులు సత్రప్రవర్తనతో మెలుగుతూ జీవితంలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్యం కోసం నిరంతర కృషి చేయాలని స్థానిక జ్యుడీషియల్ ఫస్టక్లాస్ మెజిస్ట్రేట్ మద్ది రోహిణిరావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా లక్ష్య సాధన కమిటీ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్త నిర్మూలన కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో ఆమె పాల్గొన్నారు. బాలలను పనుల్లో చేర్పించుకోవటం, వెట్టిచాకిరీ చేయించడం, బిక్షగాళ్లుగా మార్చడం, బాలలతో మాదక ద్రవ్యాలు అమ్మించడం, లైంగికంగా వేధించడం నేరమన్నారు. కార్యక్రమంలో పానెల్ న్యాయవాదులు బరాటం చంద్రమౌళి, కె.అశోక్ కుమార్, న్యాయవాదులు వి.కుమారస్వామి, స్రవంతి, లోక్ అదాలత్ మెంబరు జి.వెంకటరావు, ఎ.కోటేస్వరరావు, జిల్లాపరిషత్ ప్రధానోపాధ్యాయులు తోట శంకరారావు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టౌన్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు కొత్త ఎస్ఐలు

ప్రజాశక్తి - సాలూరు

టౌన్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు కొత్త ఎస్ఐ లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ లు పాపారావు, నారాయణరావు బదిలీపై వెళ్లిపోవడంతో వారి స్థానంలో టౌన్ -1 ఎస్ఐగా నర్సింహమూర్తి, టౌన్ -2 ఎస్సైగా భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు.

టిడ్కో సొమ్ము కోసం ప్రజలు నిలదీస్తున్నారు

కౌన్సిల్ సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి - సాలూరు

మున్సిపాలిటీలో టిడ్కో ఇళ్ల కోసం పట్టణ పేదలు కట్టిన డబ్బులు ఎప్పుడు ఇస్తారని అధికారపార్టీ కౌన్సిలర్లు ప్రశ్నించారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో 28వ వార్డు కౌన్సిలర్ బలభద్రుని శ్రీనివాసరావు జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. అంతకు ముందు అజెండాలో ఉన్న అంశాలను సభ్యులు ఆమోదించారు. అనంతరం ప్రశ్నోత్తరాల సమయంలో కౌన్సిలర్ బలభద్రుని శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో పేదల నుంచి టిడ్కో ఇళ్ల కోసం వివిధ కేటగిరీల్లో డబ్బులు వసూలు చేశారని చెప్పారు. ఏళ్లు గడుస్తున్నా ఆ డబ్బులు రాకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. డబ్బులు రాలేదని, ఇళ్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు మాట్లాడుతూ గతంలో టిడ్కో ఇళ్ల కోసం పట్టణంలో రూ.66లక్షలు వసూలు చేశారని, ఆ డబ్బు టిడ్కో సంస్థ ఖాతాలో ఉందని తెలిపారు. రాష్ట్రంలోని చాలా మున్సిపాలిటీలకు సంబంధించిన డబ్బులు టిడ్కో వద్ద ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం నుంచి రాగానే చెల్లింపు చేస్తామని చెప్పారు. 29వ వార్డు కౌన్సిలర్ గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ తమ వార్డులో వేసిన విద్యుత్ స్తంభాలు సరిగ్గా పాతలేదని, గాలికి అవి ఊగుతున్నాయని చెప్పారు. మున్సిపల్ ఎఇ సూరి నాయుడు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల చుట్టూ కాంక్రీటు చేయాలని ఎఇని కోరినట్లు తెలిపారు. యాతవీధిలో వేసిన బోరు నెలరోజులకే పాడయిందని, స్థానిక ప్రజలు నిలదీస్తున్నారని కౌన్సిలర్ వెంకటరమణ చెప్పారు. కాంట్రాక్టరుతో చెప్పి బాగు చేయిస్తామని ఎఇ సూరినాయుడు చెప్పారు. పట్టణంలో ఇంటి పన్నులు కట్టించుకుంటున్న కొన్ని ఇళ్లకు నెంబర్లు లేవని 22వవార్డు కౌన్సిలర్ గిరిరఘు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి అమృత్ పథకం కింద రూ.3.2కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. పట్టణ పరిధిలో కొత్తగా ఆవిర్భవించిన బలహీన వర్గాల కాలనీల్లో తాగునీటి సరఫరా సౌకర్యాల కల్పనకు ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు. దీనికోసం డిపిఆర్ తయారు చేయడానికి ఆసక్తి వున్న ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు బి.వరప్రసాద్, ఎస్.ఈశ్వరరావు, జి.నాగేశ్వరరావు, పి.సన్యాసమ్మ, బి.హైమవిజయలక్ష్మీ, బి.గౌతమి, వైదేహి కష్ణ పాల్గొన్నారు.

సమస్యలపై నిలదీస్తున్న కౌన్సిల్ సభ్యులు

సమస్యల పరిష్కారానికి అధికారులు చూపాలి

పార్వతీపురంటౌన్ : పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరీ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జోగారావు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో మున్సిపల్ అధికారి అజెండాలో ఉన్న 32 అంశాలను చదివి వినిపించారు. అజెండాలో ఉన్న 19వ అంశంలో ఉన్న కల్వర్టు డిజైన్ మార్చమని కౌన్సిల్ సభ్యుల కోరిక మీద అంశాన్ని వాయిదా వేశారు. మిగిలిన అంశాలకు అధికార పార్టీ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. జీరో అవర్లో కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, రెండో వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేష్, అధికార, ప్రతిపక్ష పార్టీ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, టౌన్ ప్లానింగ్ అధికారి పి.కనకారావు, ఎఇ ఆనంద్, కార్యాలయంలో ఉన్న పలు విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట ఐటిఐలో యువతకు శిక్షణ

ప్రజాశక్తి - కలెక్టరేట్

"ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సారథ్యంలో స్కిల్ హబ్ ప్రోగ్రాం" ద్వారా ప్రభుత్వ ఐటిఐ, సీతంపేట ట్రైనింగ్ సెంటర్‌లో యువతీ యువకులకు శిక్షణ ఇవ్వడం జరుగతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్ తెలిపారు. కావున సీతంపేట ప్రభుత్వ ఐటిఐలోఉచిత స్వల్పకాలిక శిక్షణా తరగతులు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. శిక్షణ ఇచ్చే కోర్సులు ఫోర్‌వీలర్ సర్వీస్ టెక్నీషియన్, స్వింగ్ మెషీన్ ఆపరేటర్. ఆసక్తి గల అభ్యర్డులు వారి బయో డాటాతో పాటు విద్యార్హత ధ్రువపత్రాలు , 2 పాస్ ఫోటోస్, ఆధార్, బ్యాంక్ అక్కౌంట్ వివరాలతో పాటుగా ఐటిఐకు హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7993795796, 7032060773 నంబర్లను సంప్రదించాలన్నారు.

శివరాంపురం వంతెన నిర్మించండి

సిఎంకు గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ వినతి

ప్రజాశక్తి - సాలూరు

మండలం లోని శివరాంపురం వంతెన నిర్మించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి ఇటీవల సిఎం జగన్ మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కురుపాం పర్యటనకి వచ్చిన సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి జగన్‌కు సమస్యల్ని వివరించారు. దీర్ఘకాలంగా శివరాంపురం వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలి వుందని, దీని వల్ల సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వెంగళరాయ సాగర్ ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని కోరారు. దీని వల్ల ఐదు పంచాయతీలకు సాగునీరు అందించే సౌకర్యం కలుగుతుందన్నారు. గ్రామపంచాయితీల్లో గ్రీన్ అంబాసిడర్ల జీతాలు ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఇప్పుడు జీతాలు ఇవ్వలేమని, పంచాయతీ లే భరించాలని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పారు. పంచాయితీల్లో కనీస అభివృద్ధి పనులు చేయడానికే నిధులు లేవని, ఇలాంటి పరిస్థితుల్లో గ్రీన్ అంబాసిడర్ల జీతాలు భరించడం సాధ్యం కాదని చెప్పారు. బాగువలసలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా మంజూరు చేయాలని పద్మావతి కోరారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పాలకొండ రూరల్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి బొమ్మాళి భాను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సాదాసీదాగా జరిగింది. పలు శాఖలపై తూతూ మంత్రంగానే చర్చ జరిగింది. ప్రధానంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో ఎటువంటి సమావేశాలు జరిపినా తమను పట్టించుకోవడం లేదని వైస్ ఎంపిపి వాకముడి అనిల్ ఎంఇఒ సూర్యనారాయణ దృష్టికి తీసుకువచ్చారు. అంపిలి పాఠశాల హెచ్ఎం ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అన్నవరం సర్పంచ్ గవర రాజశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు అదనపు గదులు కావాలని కోరారు. హౌసింగ్ శాఖపై జరిగిన చర్చలో పాత ఇళ్లకు బిల్లులు చెల్లించాలని వైస్ ఎంపిపి కనపాక సూర్యప్రకాష్ అన్నారు. తుమరాడ సర్పంచ్ శోభారాణి మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టం ద్వారా అర్హులకు జాబ్‌కార్డులు అందించాలని, ఇప్పటికే కొంతమందికి జాబ్‌కార్డులు అందలేదని అన్నారు. విద్యుత్‌శాఖపై జరిగిన చర్చలో కోదువలసలో లోఓల్టేజ్ సమస్య ఉందని సభ్యులు ప్రస్తావించారు. అలాగే చింతాడలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ కళావతి సభ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో ఎంపిడిఒ ఉమామహేశ్వరి, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మనస్వినిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు

మనస్వినికి అభినందనల వెల్లువ

ప్రజాశక్తి -గుమ్మలక్ష్మీపురం

కురుపాంలో ఈనెల 28న జరిగిన అమ్మఒడి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సమక్షంలో స్థానిక కెజిబివి విద్యార్థిని మనస్విని ప్రసంగం సిఎం తో పాటు ఆహుతులైన మంత్రులు, పార్టీ నాయకులు, అశేష ప్రజానీకం మంత్రముగ్ధులయ్యేలాకొనసాగి రాష్ట్రస్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సర్పంచ్ బి.గౌరీశంకర్రావు నేతృత్వంలో వైస్ఎంపిపి ఎన్.శేఖర్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, దోస్త్ మేరా దోస్త్ అధ్యక్షులు ప్రేమానంద్, వర్తక, వైశ్య, కాపు సంఘాల ప్రతినిధులు, పలువురు పెద్దలు కేజీబీవీ పాఠశాలను సందర్శించి మనస్విని అభినందనలతో ముంచెత్తారు. మనస్విని ప్రతిభను పలువురు పెద్దలు, వివిధ సంస్థల సంఘాల ప్రతినిధులు అభినందనలు అందించి సత్కరించారు.

పెదపెంకిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని పెదపెంకి సాయిరాం మందిరం వద్ద శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి తనిఖీలు నిర్వహించి 70 మందికి మందులు అందజేశారు. శిబిరంలో ఎంపిటిసి ప్రతినిధి గుడివాడ జగన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో నేతాజీ గ్రంథాలయం స్థాపకులు ఈర్ల సంజీవ్ నాయుడు బంకురు శంకరరావు, చిప్పాడ హరిబాబు, బండి తవిటిరాజు సేవలందించినట్లు క్యాంపు ఆర్గనైజర్ అబ్రహం తెలిపారు గుండె, కళ్లు ఇతర వాటికి తనిఖీ లు నిర్వహించారు

నవదుర్గ దేవికి సారె

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కొత్తవలస శివారులో ఉన్న నవదుర్గ ఆలయంలో ఉన్న నవదుర్గ అమ్మవారికి లోక కల్యాణార్థం భక్తులు పట్టణ ప్రజలంతా చల్లగా ఉండాలని శుక్రవారం పసుపు, కుంకుమలతో కూడిన సారెను సమర్పించారు. భక్తులు తెచ్చిన సారెను ఆలయ నిర్వాహకులు అమ్మవారి విగ్రహం ముందు ఉంచి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు.

కృష్ణమూర్తిని సన్మానిస్తున్న జిసిసి అధికారులు

ఎంఎఫ్ఎ గోడౌన్ ఇంఛార్జికి సన్మానం

ప్రజాశక్తి - సాలూరు

జిసిసి ఎంఎఫ్ఎ సెంట్రల్ గోడౌన్ ఇంఛార్జి యడ్ల కృష్ణమూర్తి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆయన్ను జిసిసి ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. విశాఖలోని జిసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కష్ణమూర్తి, ఆయన భార్య జయలక్ష్మిని జిసిసి జిఎం అడ్మినిస్ట్రేషన్ జె.యూసఫ్, జిఎం మార్కెటింగ్ డి.సురేంద్రకుమార్, విజిలెన్స్ అధికారి ఎం.వెంకటరమణ, జిఎం ఫైనాన్స్ కె.ప్రసాదరావు ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో కృష్ణమూర్తి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో కష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనుమానాస్పద ఓట్లపై తహశీల్దారుకు ఫిర్యాదు

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

మండలంలోని ఎల్ఎన్‌పురం, బూత్‌నంబర్6లో డోర్‌నంబర్00 పేరిట 30 ఓట్లు గుర్తుతెలియని వారి పేరిటి నమోదు కావడంపై మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు శుక్రవారం పార్టీ నాయకులతో కలసి తహశీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తిరస్కరిస్తున్న పరిస్థితిని గ్రహించి, ఎలాగైనా అధికారంలోకి రావాలనే కుయుక్తితో, స్థానిక సంస్థల సహకారంతో ఓటర్ల జాబితాలో దొంగవోట్లను నమోదుకు అధికారంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. అందుకు ఓటర్ల జాబితాలో గంపగుత్తగా నమోదు అవుతున్న ఓట్లే నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తమై తమ ఓటు ఉందోలేదో అని తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను ఒకటికి పదిసార్లు పరిశీలించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలో మల్లి ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్‌గానూ, ఐటిడిఎకి అనుబంధంగా ఉన్న పిఎంఆర్‌సి ఒఎస్‌డిగా చేసిన సేవలు మరువలేనివని డిడి ఎం.శ్రీనివాసరావు అన్నారు. ఒఎస్‌డి యుగంధర్‌కు గుమ్మలక్ష్మీపురం గురుకుల కళాశాల ప్రిన్సిపల్‌గా బదిలీ అయింది. ఈ సందర్భంగా జరిగిన సన్మానసభలో వక్తలు మాట్లాడుతూ సీతంపేటలో అనేక ఏళ్లుగా సేవలందించి విద్యార్థులకు, గిరిజనులకు, అధికారులకు స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారని, మంచి పేరు ప్రత్యేకత తెచ్చుకున్నారని అన్నారు. అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్మమంలో డిప్యూటీ డిఇఒ లీల్లీరాణి, ఎఎంఒ కోటిబాబు, సిఎంఒ చిరంజీవిలు, జిసిటిఒ రాములమ్మ, ప్రసాద్, సూపరింటెండెంట్ దేశ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భజన సంప్రదాయాలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

తెలుగువారికే సొంతమైన భైరో భజన రీతులను, సంప్రదాయాలను సంరక్షించుకోవాలని మండలంలోని ఎమ్మార్‌నగరంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు తనికెళ్ల లక్ష్మీనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం సంగంవలసకు చెందిన సంతోషిమాత భజన బృందం గత మూడేళ్లుగా 108 మందిరాల్లో, 108 భజనా కార్యక్రమాల ముగింపు ఉత్సవాలు గత రెండురోజులుగా ఘనం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సంకీర్తన, శతకాలు, భజనలు అనేవి ఇమిడి ఉండేవని, అయితే ప్రాశ్చ్యాత్య సంస్కృతి ప్రభావంతో వాటిని కోల్పోయామని అన్నారు. సంగంవలస బృందాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలోనూ భజన బృందాలు ఏర్పాటు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బృందానికి నేతృత్వం వహించిన డొంకాడ శ్రీరామమూర్తి దంపతులను మాజీ సర్పంచ్ అమరాపు రామకృష్ణ, సర్పంచ్ బడే చిట్టినాయుడు, శ్రీరంజన్, గ్రామస్తులు సత్కరించారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ పథకాలు

ప్రజాశక్తి - పాచిపెంట

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న సురక్ష కార్యక్రమంతో సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సిఎం పి.రాజన్న దొర అన్నారు. మండలంలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు సచివాలయ కన్వీనర్లకు జగనన్న సురక్షపై మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో నాయకులు, కార్యకర్తలు, డబ్బులు ఇచ్చే వారికే సంక్షేమ పథకాలు మంజూరు చేసేవారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామని చెబుతున్నారని, గతంలో రైతులకు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఆయన రూ.87 వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం రూ.15 వేల కోట్లు మాఫీ చేసి రైతులకు మోసం చేశాడని ఆరోపించారు. ఆయన అధికారంలోకి వస్తే వాలంటీర్, సచివాలయ వ్యవస్థను రద్దు చేస్తామని అంటున్నారని, మళ్లీ సిఎం జగన్మోహన్‌రెడ్డి అవుతారని ఈ వ్యవస్థలన్నీ కొనసాగుతాయని హామీ ఇచ్చారు. టిడిపి హయాంలో సాలూరు నియోజకవర్గంలో పెట్టాల్సిన గిరిజన యూనివర్సిటీ ఎస్ కోటలో పెట్టారని, ఇప్పుడు సాలూరులో ఎందుకు పెట్టలేదని మమ్మల్ని అడగడం వారికి సిగ్గుండా అని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రతి వాలంటీరు హాజరుకావాలని, గైర్హాజరైన వారినితొలగించి కొత్తవారిని నియమించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, వైసిపి నాయకులు పి.వీరమనాయుడు, డోల బాబ్జీ, జి.ముత్యాలనాయుడు, టి.గౌరీశ్వరరావు, ఎఎంసి చైర్మన్ దండి అనంత కుమారి, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, ధనుంజయరావు ఎంపిడిఒ జి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.


జగనన్న సురక్ష బ్రోచరును విడుదల చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష

పార్వతీపురం రూరల్ : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని చిన్న బొండపల్లి సచివాలయంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ గండి శంకర్రావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించేలా జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బంకుర రవికుమార్, ఎంపిడిఒ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో రాజుల పాలనకు చమర గీతం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రానున్న 2024 ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో టిడిపి భారీ విజయం సాధిస్తుందని ఈసారి నిజమైన గిరిజన అభ్యర్థియే ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు బిడ్డిక పద్మావతి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో శుక్రవారం ఆమె విలేకరులతో కురుపాంలోని అమ్మ ఒడి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్న కురుపాం అడ్డా వైసిపి గడ్డ అన్న నినాదం 2024 ఎన్నికల్లో కనుమరుగవ్వ తుందన్నారు. ఇంతకాలం గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని 40 ఏళ్లుగా అనేక పదవులు కైవసం చేసుకుని గిరిజనులను మోసగించారని ఆమె దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో మేరింగి రాజుల పాలనకు చమర గీతం తప్పదన్నారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు నేటికీ డోలీల సాయంతో రోగులను తీసుకువస్తున్నారన్నారు. చెక్ డ్యాములు, రిజర్వాయర్ల అభివృద్ధిపై నిర్లక్ష్యం మెండుగా ఉందన్నారు. గిరిజన అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారానికి వీలుంటుందన్నారు.

మాతా, శిశు శ్రేయస్సుకు పనిచేయాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం/కురుపాం

మాతా,శిశు ఆరోగ్య శ్రేయస్సు కోసం వైద్య సిబ్బంది సమిష్టి బాధ్యతతో కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన కొత్తగూడ, మొండెఖల్ పిహెచ్‌సి పరిధిలో గల ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి వైద్య సిబ్బంది వారి పరిధిలో ఉన్న గర్భిణీల్లో ఆరోగ్య పరంగా ఏవైనా ప్రమాదకర సూచికలు(హై రిస్క్) ఉంటే వెంటనే గుర్తించాలని, ప్రసవ సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరింత నిశిత పర్యవేక్షణ చేయాలని, తరచుగా ఆరోగ్య పరిశీలన చేయాలన్నారు. ఈ వివరాలను తక్షణమే మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేసి, నివేదికలను ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. నెగెటివ్ బ్లడ్ గ్రూప్‌గా గుర్తించిన గర్భిణీలకు ముందస్తుగానే తగు రక్త నిల్వల ఏర్పాటు, డోనార్లను సిద్ధం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త వారికివ్వబడిన మొబైల్‌లో ఇ- ఆశా యాప్ ప్రతి రోజూ ఉపయోగించాలని అన్నారు. అందులో ఇసి (అర్హులైన జంట), హెచ్ బి ఎన్ సి, హెచ్ బి వై సి, వి హెచ్ ఎస్ ఎన్ సి యాప్‌లో సంబంధిత వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ అంశాలపై డిఐఒ వారికి వివరించారు. వీటిలో నవజాత శిశువులను షెడ్యూలు ప్రకారం గృహ సందర్శన చేసి ఆ ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, అలాగే పిల్లలకు వేస్తున్న ఐరన్ సిరప్స్, విటమిన్ ఎ ద్రావణం, టీకాలు మొదలగు వివరాలను నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.బుద్దేశ్వరరావు, సూపర్ వైజర్లు పద్మ, లక్ష్మీ, సింహాచలం, ఎర్రమ్మ, జయగౌడ్, ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా విధులు

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

: రోగుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామని డోకిసిల పిహెచ్‌సి వైద్యాధికారి నిహారిక అన్నారు. శుక్రవారం గోచెక్కలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించామనితెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రతి గ్రామంలో నెలకు రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 66 రకాల మందులను అందుబాటులో ఉంచామన్నారు.

లెప్రసీపై అపోహలు వీడండి

డిఎంహెచ్ఒ డాక్టర్ జగన్నాథరావు

ప్రజాశక్తి - పాలకొండ

లెప్రసీపై అపోహలు వీడాలని, అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం, సిడి - ఎన్ సిడి సర్వేలను శుక్రవారం పాలకొండ పట్టణంలో పరిశీలించారు. పట్టణంలో ఎవరికైనా స్పర్శ లేని తెల్ల మచ్చలు ఉన్నాయా అని పరిశీలించారు. లెప్రసీ సమూలంగా నిర్మూలించవచ్చని ఆయన చెప్పారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. లెప్రసీ మందులు పూర్తిగా ఉచితమని, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వస్తున్నారని వారికి సహకరించాలని కోరారు. లెప్రసీ నిర్మూలనలో భాగంగా లెప్రసీ కేసుల గుర్తింపు కార్యక్రమాన్ని జూన్ 26 నుండి జులై 16 వరకు 3 వారాలు జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఆశా కార్యకర్త, వాలంటీర్లు రోజుకు 15 నుంచి 20 ఇళ్లు సందర్శించి స్పర్శ లేని మచ్చలు , కణితులు, ఉబ్బిన నరాలు గుర్తిస్తే వారిని వైద్యాధికారి వద్దకు తీసుకు వెళ్లి లెప్రసికి కారణమో లేదో నిర్ధారిస్తారని ఆయన వివరించారు. ఆశా తన పరిధిలో ఉన్న ఇళ్లు 3 వారాల్లో పూర్తి చేసి లెప్రసీ అనుమానితుల్ని గుర్తించి, వారి వివరాలు నమోదు చేసి పిహెచ్‌సికి పంపించి వ్యాధి నిర్ధారించి మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించడం వల్ల వ్యాధి నుండి బయటపడి వచ్చున్నారు. జిల్లాలో ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామని, ఇప్పటి వరకు సుమారు 1.87 లక్షల మందిని సందర్శించి 2,312 మందిని పిహెచ్‌సికి పంపించగా 3 కేసులను నిర్ధారించడం జరిగిందన్నారు.

ఫ్రైడే డ్రై డే పాటించాలి...

ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్రం చేసి పూర్తిగా ఆరబెట్టాలని (ఫ్రైడే డ్రై డే) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పిలుపునిచ్చారు. పాలకొండ పట్టణంలో ఏలాం జంక్షన్ సమీపంలో పలు ఇళ్లను, కాలువలను తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతపై దష్టి సారించాలని ఆయన కోరారు. రానున్న వర్షాకాలంలో దోమలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, మలేరియా, డెంగ్యూ, అతిసార వంటి వ్యాధులకు ఆస్కారం ఉంటుందని ఆయన సూచించారు. ఇంటా బయట పారిశుధ్యం పాటించడం వల్ల దోమల నివారణకు, ఇతర అంటు వ్యాధులు ప్రబలుటకు అవకాశం ఉండదని ఆయన పేర్కొన్నారు. లార్వా మంచి నీటి పాత్రల్లో ఉంటుందని, ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వలన వాటి పెరుగుదలకు, వ్యాప్తికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. వ్యాధుల నుంచి దూరంగా ఉండడం, పరిశుభ్రత ప్రధానమని, దోమ తెరలు వినియోగించడం మరింత మేలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిసరాలను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

సాగునీరెప్పుడిస్తారు?

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిలదీత

ప్రజాశక్తి - గరుగుబిల్లి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నెల రోజులు గడుస్తున్నా నేటి వరకూ జంఝావతి, తోటపల్లి కాలువల నుంచి సాగునీరు ఎందుకివ్వలేదని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీశారు. అధికార, విపక్ష సభ్యులంతా ఏకమై అధికారులను ప్రశ్నించారు. ఎంపిపి ఉరిటి రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు సాగునీటిని విడుదల చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా రావుపల్లి సర్పంచి మహేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెల రోజులు గడిచిందన్నారు. జంఝావతి, తోటపల్లి కాలువల నుంచి అధికారులు, సాగునీరు విడుదల చేయలేద న్నారు. సాగునీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం తగదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎప్పుడు సాగునీరందిస్తారని సమాధానం చెప్పాలని సభ్యులు పట్టుబట్టారు. జంఝావతి ప్రాజెక్టు జెఇ శ్రావణి మాట్లాడుతూ కాలువల్లో పూడికలు, తుప్పలు సరిచేశాక సాగునీటిని విడుదల చేస్తా మని తెలిపారు. జెఇ సమాధానంపై సభ్యులంతా తీవ్రంగా మండిప ్డారు. ఖరీఫ్ ప్రారంభమై ఇప్పటికే నెల గడిచి పోయిందని, వచ్చే ఏడాదికి నీరందిస్తారా..? అని ప్రశ్నించారు. ఎంపిపి మాట్లాడుతూ జంఝావతి నుంచి వచ్చే నీరు పీఆర్ఎన్ వలస, సీతారాంపురం వద్ద కాలువలో నిలిచిపోతోందని, ఆ ప్రాంతంలో కాలువ లోతుగా ఉండడం తో, అక్కడి నిలిచిపోతోందన్నారు. తక్షణమే కాలువల్లో పూడికలు, మట్టి తొలగించి, చివరి ఎకరాకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.

నీకే కాదు...మాకూ బీపీ వస్తోంది...

సాగునీటి సమస్య చర్చ జరుగుతున్న సమయంలో తోటపల్లి ప్రాజెక్టు నీటిపారుదల శాఖాధికారి హాజరుకాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఎంపీపీ ఉరిటి రామారావు తోటపల్లి ప్రాజెక్టు నీటి పారుదల శాఖాధికారికి ఫోన్ చేశారు. సమావేశానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దీనిపై ఆ అధికారి స్పందిస్తూ, బీపీ కారణంగా సమావేశానికి హాజరుకాలేకపోయానని తెలిపారు. అధికారి సమాధానంపై సభ్యులంతా స్పందించారు. నీరందకపోవడంతో గ్రామాల్లో తమను రైతులు నిలదీస్తున్నారని, దీంతో తమకూ బీపీ పెరిగిపోతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే తోటపల్లి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని సభ్యులంతా స్పష్టంచేశారు.

విద్యుత్ సబ్ డివిజన్ మార్చొద్దు...

పార్వతీపురం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గరుగుబిల్లిని, పాలకొండ పరిధిలోకి తీసుకొచ్చే ఆలోచన చేయొద్దని సభ్యుంతా డిమాండ్ చేశారు. ఈ మేరకు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. పాలకొండ తమకు 40 కిలోమీటర్ల దూరంలో ఉందని, 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పార్వతీపురంలోనే గరుగుబిల్లి మండలాన్ని కొనసాగించాలని స్పష్టంచేశారు. ఉపాధి హామీచట్టంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని ఎంపిటిసి ద్వారపురెడ్డి సత్యనారాయణ సమావేశానికి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెడ్‌పి వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, వైస్ ఎంపీపీలు, ఎంపిడిఒ పైడితల్లి, తహశీల్దారు జనార్దన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

చాపరాయిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

తాడికొండలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని తాడికొండ పంచాయతీలోని మారుమూల గిరిజన గ్రామాలైన చాపరాయి జంగిడిభద్ర, కప్పకల్లు గ్రామాల్లో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని శుక్రవారం కురుపాం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులు, వ్యాపార రంగాలు రోడ్డున పడిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల నుండి మనకి మనం రక్షించుకునేందుకు రానున్న ఎన్నికల్లో టిడిపికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరావు , యూనిట్ ఇంచార్జి లు అడ్డాకుల నరేష్, చిన్న మండల తెలుగు మహిళ సభ్యురాలు ఆరుద్రమ్మ, జానకి ఉన్నారు.

సీతంపేట : పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా పరిశీలన, సెక్షన్ ఇన్‌ఛార్జుల నియామకం, కొత్తఓటర్ల చేర్పింపుపై సమీక్షించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సవర తోట మొఖలింగం, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, సీనియర్ నాయకులు నిమ్మక నాగేశ్వరావు, సర్పంచ్ బిడ్డిక నీలయ్య, సవర సోడంగి, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింధు నగర్‌లో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని దశమంతపురం పంచాయతీ పరిధి సింధునగర్ గిరిజన గ్రామంలో శుక్రవారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పిహెచ్‌సి వైద్య అధికారి జి .ప్రదీప్‌కుమార్ రోగులకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నయోమి 104 సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

జగనన్న కాలనీ లుంబూరుదా..? పాలకొండదా?

సభ్యుల నిలదీత

ప్రజాశక్తి-పాలకొండ

పాలకొండ అర్బన్ పరిధిలో ఉన్న జగనన్న కాలనీ లుంబూరు గ్రామానికి చెందిందా... పాలకొండకు చెందిందా అని నగర పంచాయతీ కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు వెలమల మన్మథరావు, కొంచాడ అరుణ్, గంటా సంతోష్ తదితరులు జగనన్న కాలనీలో అక్రమాలు జోరుగా సాగుతున్నాయని, లుంబూరు ప్రాంతానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి కనుసన్నల్లో జరుగుతున్నాయని, దీనిపై దృష్టిపెట్టాలని అధికారులను కోరారు. నగర పంచాయతీకి చెందిన లేఅవుటా... లుంబూరు గ్రామానికి చెందిన లేఅవుటా చెప్పాలని ప్రశ్నించారు. ఎంతమందికి పట్టాలు మంజూరయ్యాయి. వివరాలు కూడా సభ్యులకు తెలియజేయాలన్నారు. దీనిపై కమిషనర్ సర్వేశ్వరరావు స్పందిస్తూ ఈ సమస్యపై చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. పాలకొండలో ఉన్న డంపింగ్‌యార్డ్ టిడి పారాపురం గ్రామ సమీపంలోకి వెంటనే తరలించాలని, డంపింగ్‌యార్డ్ జనావాసాల మధ్య ఉండడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. అవసరమైతే పోలీసుల సహకారంతోనైనా డంపింగ్‌యార్డ్ తరలించాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. జగన్నాథస్వామి ఆలయ రోడ్డుకు రూ.లక్ష కేటాయించడం పట్ల కౌన్సిలర్లు అసంతృప్తి చెందారు. తమ దృష్టిలో పెట్టకుండా ముందస్తుగా నిధులు కేటాయించడమేమిటని చెప్పగా ఇంజనీరింగ్ సహాయకులు దేవ్ మాట్లాడుతూ ఉత్సవాలు ఉండడం వల్ల ముందస్తుగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు పల్లా ప్రతాప్, రౌతు హనుమంతురావు తదితరులున్నారు.

గ్రామీణ విత్తనోత్పత్తి రైతుకు మేలు

ప్రజాశక్తి - పాచిపెంట

రైతులు గ్రామస్థాయిలో తమకు కావాల్సిన విత్తనాలను తయారు చేసుకొనేలా ప్రోత్సహించడమే గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ముఖ్య లక్ష్యమని జిల్లా డిఆర్‌సి సహాయ వ్యవసాయ సంచాలకులు శారద అన్నారు. మండలంలోని కర్రివలస రైతు భరోసా కేంద్రం పరిధిలో అమ్మవలస, పాంచాలిలో ఏర్పాటు చేసిన రైతుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటూ రైతులు గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా 50శాతం రాయితీపై ఇచ్చిన విత్తనాలను సద్వినియోగం చేసుకుని మళ్లీ విత్తనాలను గ్రామస్థాయిలో ఉత్పత్తి చేసి రైతులకు అందించడం ద్వారా తక్కువ ఖర్చుతో రైతులకు విత్తనం అందడమే కాకుండా విత్తన కొరత లేకుండా ఉంటుందని అన్నారు. అమ్మవలసలో ఆర్‌జిఎల్ 2537, పాంచాలిలో ఎంటియు 1064 రకాలు ఒక్కో గ్రామానికి 7.5 క్వింటాళ్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎంటియు 1064 ముంపు, దోమ పోటును తట్టుకొనే రకమని రెండు రకాలకు విత్తన శుద్ధి చేయడం ద్వారా నారుమడిలో అగ్గి తెగులు లేదా ఇతర ఆకుమచ్చ తెగుళ్ల రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ శిక్షణను మూడు దఫాలుగా రైతులకు ఇస్తామన్నారు. అనంతరం రైతులతో విత్తన శుద్ధి చేయించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, విఎఎలు మోహనకృష్ణ, శ్రీనివాసరావు, సర్పంచి పెద్దింటి గంగమ్మ, గ్రామ పెద్దలు రేయి అప్పారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యశోదమ్మ, బాలకృష్ణ, తిరుపతి నాయుడు, విజయ్, రైతులు పాల్గొన్నారు

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని చెముడుగూడ పంచాయతీ పుట్టగూడలో బీజామృతంతో విత్తన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం కోఆర్డినేటర్ భూషణరావు మాట్లాడుతూ రైతులంతా చిరుధాన్యాలు, ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు, అన్ని రకాల విత్తనాలు ఈ బీజామృతంలో విత్తని శుద్ధి చేసుకోవాలని సూచించారు. బీజామృతం ద్వారా శుద్ధి చేసిన విత్తనాలను కాపాడుకోవచ్చు అన్నారు. ఎటువంటి హానికరం లేని పంటలను దిగుబడి చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ చైతన్య, ప్రకతి వ్యవసాయం సభ్యులు దీప, పద్మ ఉన్నారు.

PARVATHIPURAM MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

S.No.	NIT No.	No. of works	Total Estimate Amount
1	Tender No.3/2023-24 (GGMP, APURMSP and SFC Grant)	7 Works	Rs.45.40 Lakhs
	Total	7 Works	Rs.45.40 Lakhs

For further details visit : For all details visit site www.apeprocurement.gov.in

Sd/- J. Rama Appalanaidu
Commissioner
Parvathipuram Municipality

నేరాలు ఘోరాలు

లారీ కింద పడి క్లీనర్ మృతి

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలోని లారీ యూనియన్ కార్యాలయం ఎదురుగా శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్ ఎస్.అప్పలరాజు (47)మృతి చెందాడు. ఉదయం 7గంటల సమయంలో లారీని డ్రైవర్ మజ్జి సాయి ముందుకు నడుపుతున్న క్రమంలో క్లీనర్ అప్పలరాజు ఎక్కడానికి ప్రయత్నం చేశారు. ఇంతలో ఆయన జారిపడి పోవడంతో లారీ చక్రం కింద నలిగిపోయాడు. క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. డబ్బివీధికి చెందిన అప్పలరాజుకు ఉన్నారు. పట్టణానికి లారీ ఓనర్ రమేష్ వద్ద ఆయన పని చేస్తున్నారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

1150 కిలోల బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - సాలూరు

పట్టణం లో గురువారం పోలీసులకు అందిన సమాచారం మేరకు రెండు ఆటోల్లో తీసుకెళ్తున్న 1150కిలోల బియ్యాన్ని పట్టుకున్నారు. టౌన్ ఎస్ఐ ఆధ్వర్యాన పోలీసులు పట్టణంలోని దండిగాం రోడ్డులో వున్న రైస్ మిల్లు నుంచి ఆటోల్లో తీసుకెళుండగా పట్టుకున్నారు. శుక్రవారం ఈ బియ్యాన్ని పోలీసులు సివిల్ సప్లయ్ డిటికి అప్పగించారు. అయితే ఈ బియ్యం మిల్లులో ధాన్యం ఆడించిన గిరిజన రైతులవని మిల్లు యజమాని చెపుతున్నారు. పిడిఎస్ బియ్యం వ్యాపారం చేసిన వ్యాపారులు ఈ వ్యవహారంలో కేసు లేకుండా చేయడానికి పైరవీలు మొదలు పెట్టడంతో అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో పట్టుకున్న బియ్యం పిడిఎస్ బియ్యమా కాదా అని నిర్ధారణకు సివిల్ సప్లయ్ జిల్లా అధికారికి పంపిస్తున్నామని డిటి రంగారావు చెప్పారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామని ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర శుక్రవారం తెలిపారు. కొమరాడ మండలం నుంచి పార్వతీపురం బైపాస్ రోడ్డు మీదుగా బెలగాం వెళ్తున్న ట్రాక్టర్లలో ఇసుక తరలింపునకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు చూపనందున వాటిని పార్వతీపురం పట్టణ పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.